
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
నాగర్‌కర్నూల్
జిల్లా వార్తలు
ఆదివారం 16 జూన్ 2024
ఉష్ణోగ్రతలు గరిష్ఠం : 32.0 । కనిష్ఠం : 24.0



నీటి గుంతలో పడి వ్యక్తి మృతి

బిజినేపల్లి, జూన్ 15: నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలోని మహదేవుని పేట గ్రామంలో వ్యవసాయ పొలంలో ఉన్న నీటి గుంతలో ప్రమాదవశాత్తు పడి ఎద్దుల కరుణాకర్ రెడ్డి (54) అనే వ్యక్తి మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు.. శనివారం మధ్యాహ్నం నీటి గుంతలో పడి నిర్జీవంగా ఉన్న కరుణాకర్ రెడ్డిని కుటుంబీకులు చూసి బయటకు తీసి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. విద్యుత్ షాక్‌కు గురై నీటిలో పడిపోయాడా లేక ఫిట్స్ వచ్చి పడిపోయాడేమోనని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుడికి భార్య అనిత, కొడుకు, కూతురు ఉన్నారు.

వీరే కొత్త కలెక్టర్లు..



మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకోనున్న బీ విజయేంద్ర



వనపర్తి కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకోనున్న ఆదర్శ్ సురభి

నాగర్‌కర్నూల్, (ఆంధ్రజ్యోతి)/మహబూబ్ నగర్ (కలెక్టరేట్)/నారాయణపేట/వనపర్తి రాజీవ్ చౌరస్తా, జూన్ 15: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం మరోసారి కలెక్టర్ల బదిలీలు చేపట్టింది. ఇందులో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నలుగురు కలెక్టర్లను బదిలీ చేశారు. వారి స్థానంలో కొత్తవారిని నియమిస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా ఉన్న రవినాయక్‌ను బదిలీ చేశారు. 2023 ఫిబ్రవరి 1న కలెక్టర్‌గా బాధ్యతుల తీసుకొని ఈ నెల 15 వరకు జిల్లా ప్రజలకు సేవలందించారు. ఆయన స్థానంలో బీ విజయేంద్ర బాధ్యతలు తీసుకోనున్నారు. ఆమె ఇదివరకు ట్రాన్స్‌పోర్ట్, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ శాఖ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శిగా పనిచేశారు.

నాగర్‌కర్నూల్ ప్రస్తుతం ఉన్న కలెక్టర్ ఉదయ్ కుమార్ బదిలీ అయ్యారు. ఆయన 2021 సెప్టెంబరు 1న నాగర్‌కర్నూల్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల 9నెలల 15 రోజుల పాటు జిల్లా కలెక్టర్‌గా కొనసాగారు. ఆయన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను ఎలాంటి విమర్శలు లేకుండా నిర్వహించిన మంచి పేరు ఉంది. ఆయన స్థానంలో కొత్త కలెక్టర్‌గా మంచిర్యాల నుంచి బదావత్ సంతోష్ నాగర్‌కర్నూల్‌కు బదిలీ అయ్యారు. 2016 బ్యాచ్‌కు చెందిన ఆయన సోమవారం లేదా బుధవారం రోజు బాధ్యతలు స్వీకరించనున్నారు.

నారాయణపేట కలెక్టర్‌గా పనిచేసిన కోయ శ్రీహర్ష పెద్దపల్లి కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. 2014 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన సిక్తా పట్నాయక్ హన్మకొండ కలెక్టర్‌గా పని చేస్తూ ప్రస్తుతం బదిలీపై నారాయణపేట కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. వనపర్తి కలెక్టర్‌గా ఉన్న తేజస్ నందలాల్ పవార్‌ను సూర్యాపేటకు బదిలీ చేశారు. 2023 ఫిబ్రవరి 1వ తేదీన వనపర్తి కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న ఆయన 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు, 2024లో పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించి విజయవంతం చేశారు. 2018 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆదర్శ్ సురబి ప్రస్తుతం ఖమ్మం జిల్లా మునిసిపల్ కమిషనర్‌గా పని చేస్తున్నారు. ఐఏఎస్‌ల బదిలీలలో భాగంగా ఆయన వనపర్తి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.



నాగర్‌కర్నూల్ కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకోనున్న బదావత్ సంతోష్



నారాయణపేట కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకోనున్న సిక్తా పట్నాయక్

గృహ కార్మికులకు గుర్తింపేదీ..?



పాలమూరు పట్టణంలో బాసండ్లు తోముతున్న గృహకార్మికులు

- భద్రతలేని బతుకులు
- దుర్భర స్థితిలో డొమెస్టిక్ వర్కర్లు
- యజమానుల నుంచి నిత్యం వేధింపులు
- జీవో 60 ప్రకారం అందని వేతనాలు
- మహబూబ్‌నగర్, వనపర్తిలలో అధికంగా గృహ కార్మికులు
- నేడు అంతర్జాతీయ గృహకార్మికుల దినోత్సవం

పాలమూరు, జూన్ 15: సమాజంలో సంఘటిత రంగంలోకంటే అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులే అధికంగా ఉన్నారు. ప్రధానంగా గుర్తింపులేని వారంటే ఇళ్లలో పనిచేసే (డొమెస్టిక్ వర్కర్స్)కార్మికులే. ఇంట్లో ఉన్న దంపతులు ఇద్దరు ఉద్యోగం, ఇతర వృత్తుల్లో పనిచేసి అలిసిపోయి ఇంటిపని చేసుకోలేకపోతుంటారు. అలాంటి వారు డొమెస్టిక్ వర్కర్స్‌ను పెట్టుకోవటం సర్వసాధారణం. వీరు ఇళ్లల్లో వంట చేయటం, దుస్తులు ఉతకటం, బాసండ్లు తోమటం తదితర పనులు చేస్తుంటారు. ఈ రంగంలో అత్యధికులు బడుగు, బలహీనవర్గాలకు చెందిన వారే. అతి తక్కువ వేతనాలు తీసుకుంటూ పనిచేస్తున్న వీరు అనేక అవమానాలు ఎదుర్కొంటున్నారు. లైంగిక వేధింపులతో పాటు భద్రత లేని జీవితాలను గడుపుతున్నారు. ఒకరి ఇంట్లో రోజుకు గంటనుంచి ఐదు గంటల చొప్పున పనిచేస్తుంటారు. విశ్రాంతి, సెలవు దినాలు, ఇతర సౌకర్యాలు, హక్కులు పొందలేని స్థితిలో ఉన్నారు. డొమెస్టిక్ వర్కర్స్ ఫోరమ్ అల్ఇండియా (డీడబ్ల్యూఎఫ్ఐ)ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో పని చేస్తున్న కార్మికులకు అవగాహన కల్పిస్తోంది. వ్యక్తిగతంగా లబ్ధిపొందలేని వారంతా సంఘంగా ఏర్పడి సాధించగలమనే మనోధైర్యాన్ని వారిలో నింపేందుకు డీడబ్ల్యూఎఫ్ఐ కృషి చేస్తోంది.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చూసుకుంటే మహబూబ్‌నగర్, వనపర్తి పట్టణాల్లోనే డొమెస్టిక్ వర్కర్లు అధికంగా ఉన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలో దాదాపు రెండువేల మంది ఉన్నారు. వనపర్తి పట్టణంలో దాదాపు 1500మంది గృహకార్మికులు ఉన్నట్లు అధికారుల అంచనాలు చెబుతున్నాయి. వీరికి డీడబ్ల్యూఎఫ్ఐ అవగాహన కల్పించి చైతన్యం చేస్తోంది. పన్నెండేళ్ల నుంచి సర్వేచేసి కార్మికులను గుర్తించే పనిలో ఆ సంఘం ఉంది. గ్రూపులు ఏర్పాటు చేసి సమావేశాలు నిర్వహి స్తోంది. ఒక్కరుగా కాకుండా సంఘంగా యజమాని వద్దకు వెళ్లి తాము చేస్తున్న పనికి వేతనం పెంచుకోవటానికి కృషిచేసి విజయం సాధిస్తున్నారు. గతంలో నెలకు రూ.300లు ఇస్తుంటే, సంఘం నీడలో నేడు రూ.500నుంచి రూ.2500ల వరకు వేతనాన్ని పొందుతున్నారు. కార్మికశాఖ గుర్తింపు కార్డులు అందజేస్తే ఎక్కడ ఎంతమంది కార్మికులు పనిచేస్తున్నారనే వివరాలు తెలుస్తాయనే అభిప్రాయాలు వస్తున్నాయి.

అమలు కాని జీవో 60

ఇళ్లల్లో వంట చేయటం, బట్టలు ఉతకటం, బాసండ్లు తోమటం, ఇల్లు ఊడ్చటం, కల్లాపి చల్లటం, చిన్నపిల్లలను ఆడించటం, చూసుకోవటం, అనారోగ్యంగతో ఉన్నవారిని చూసుకోవటం, వృద్ధులకు సేవ చేయటం, కిరాణా వస్తువులు తేవటం, పిల్లలను బడికి తీసుకుపోవటం, తీసుకురావటం లాంటి పనులు చేసే వారికోసం వచ్చిందే జీవో 60. లేబర్ ఎంప్లాయిమెంట్ ట్రెయినింగ్ అండ్ డిపార్ట్‌మెంట్ జీవో 60ని (ఎల్ఏటీ2)ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2011 నవంబరు 1న విడుదల చేసింది. ఆడ, మగ ఎవరితో ఈ పనులు చేయించుకున్నా నెలరోజులు పాటు రోజుకు అరగంట పనిచేసినా నెలకు రూ.2,747, గంటన్నర చేస్తే రూ.3,608, ఎనిమిది గంటలు చేస్తే రూ.6,700లు తగ్గకుండా ఇవ్వాలని జీవో చెబుతోంది. జీవో ప్రకారం తక్కువ వేతనం ఇస్తే యజమానికి రూ.10వేల వరకు జరిమానా, ఏడాది నుంచి రెండేళ్ల వరకు జైలుశిక్ష.. ఒక్కోసారి రెండు అమలు చేసే వీలుంది.

మైనర్లతో పనిచేయించుకోవద్దు



ఇళ్లల్లో మైనర్లతో పనిచేయించటం చట్టరీత్యా నేరం. ఇళ్లలో పనిచేసే విషయాన్ని లేబర్ అధికారులకు సమాచారం అందిస్తే వారు వచ్చి పిల్లలను తీసుకువెళ్లి చదువుకునే ఏర్పాటు చేస్తారు. తెలంగాణ ప్రభుత్వం 2016 ఏప్రిల్ 1 నుంచి గృహకార్మికులు, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని ఆదేశించింది.

- చంద్రశేఖర్‌గౌడ్, డీసీఎల్, మహబూబ్‌నగర్

లైంగిక వేధింపులు అధికం



ఇళ్లలో పనిచేసే గృహకార్మికులకు యజమానుల నుంచి లైంగిక వేధింపులు అధికమయ్యాయి. వీరికి రక్షణ కల్పించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది. తెలంగాణ ప్రభుత్వం జీవో ప్రకారం కనీస వేతనాలు ఇవ్వాలి. ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇచ్చి పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలి.

- నల్లవెల్లి కురుమూర్తి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి

సంఘంతోనే న్యాయం



సుమారు 30 ఏళ్ల నుంచి ఇళ్లలో పనిచేస్తున్నా.. షాషాబ్ గుట్ట, ఇతర ప్రాంతాల్లో పని చేస్తుకుంటాం. నెలకు రూ.50 తీసుకున్నప్పటి నుంచి పని చేస్తున్నా.. నేడు రూ.1,000లు ఇస్తున్నారు. ఒంటరిగా ఉండకుండా కుటుంబానికి సహాయ పడాలని ఇళ్లల్లో పనిచేస్తున్నా.. ఇన్నాళ్లు మమ్మల్ని ఎవరూ పట్టించుకోలేదు. సంఘంతోనే న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నా.

- వెంకటమ్మ, గృహ కార్మికురాలు

చిన్నపొర్లలో ఉద్రిక్తత

- దాయాదుల ఘర్షణలో సంజప్ప మృతితో టెన్షన్.. టెన్షన్
- భారీగా పోలీసుల మోహరింపు, ముగిసిన మృతుడి అంత్యక్రియలు
- రెండు రోజులుగా కొనసాగుతున్న పోలీస్ పికెట్
- ఏడుగురి రిమాండ్: ఎస్పీ యోగేష్‌గౌతం



ఊట్కూర్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో నిందితులను ప్రవేశపెట్టిన ఎస్పీ యోగేష్‌గౌతం

ఊట్కూర్, జూన్ 15 : భూ తగాదాలతో ఓ వ్యక్తి మృతి చెందిన నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం చిన్నపొర్ల గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. దాయాదుల మధ్య ఏర్పడిన భూతగాదాలో మృతి చెందిన సంజప్ప (28) అంత్యక్రియలు శనివారం పోలీసుల భారీ బందోబస్తు నడుమ నిర్వహించారు. దాయాదుల దాడిలో మృతి చెందిన సంజప్పకు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతంతో వీడ్కోలు పలికారు. మృతుడి తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఏ క్షణంలో ఏం జరుగుతుందోనన్న భయం గ్రామస్థుల్లో కనిపించింది. గురువారం జరిగిన దాడితో మహబూబ్‌నగర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందిన సంజప్పకు పోలీసులు పోస్టుమార్టం చేసిన తర్వాత అదే రోజు సాయంత్రం మృతదేహాన్ని గ్రామంలోకి తీసుకురాగానే గ్రామస్థులు అడ్డు కొని ఫిర్యాదు చేసినా ఆలస్యంగా స్పందించిన ఎస్ఐని సస్పెండ్ చేసే వరకు కదలలేదు. దాడి, గ్రామస్థుల ఆందోళన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో శనివారం ఉదయం అంత్యక్రియల సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చారు. అటు పోలీసులు, ఇటు ప్రజల మధ్యన ఎప్పుడు ఏమి జరుగుతుందోనని గ్రామంలో టెన్షన్ వాతావరణం కనిపించింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా డీఎస్పీ లింగయ్య, మక్తల్ సీఐ చంద్ర శేఖర్ పర్యవేక్షించారు. చివరికి అంత్యక్రియలు ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ముందు జాగ్రత చర్యల్లో భాగంగా రెండు రోజుల నుంచి గ్రామంలో పోలీస్ పికెట్ కొనసాగుతోంది. మృతుడి చిన్నమ్మ కవిత ఫిర్యాదు మేరకు ఏడుగురిపై కేసు నమోదు చేశారు.

చిన్నపొర్ల గ్రామంలో జరిగిన సంఘటనపై దాడి చేసిన ఏడుగురిలో ఇప్పటికే ఐదు మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్‌గౌతం చెప్పారు. శనివారం ఊట్కూర్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన అరెస్టు అయిన నిందితులను ప్రవేశపెట్టారు. దాయాదుల మధ్య జరిగిన భూ వివాదంలో కట్టెలతో జరిగిన దాడిలో గువ్వల సంజప్ప అలియాస్ సంజీవ్ (28) మృతి చెందినట్లు చెప్పారు. నిందితులు చిన్న వెంకటప్ప, గువ్వల సంజీవ్, ఆటో సంజీవ్, నట్టలప్ప అలియాస్ వెంకటప్ప, గుడ్డి ఆశప్ప అలియాస్ అశోక్, గువ్వల శ్రీను, గువ్వల కిష్టప్పలపై కేసు నామోదైందన్నారు. ఇందులో చిన్న వెంకటప్ప ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆటో సంజీవ్ పరారీలో ఉన్నాడని వివరించారు. దాడిచేసిన వారిలో మరికొంత మందిని గుర్తించి కేసు నమోదుచేస్తామన్నారు. ఈ సంఘటనపై 100కు డయల్ చేసినా పోలీసులు సకాలంలో స్పందించలేదనే ఆరోపణలు రావడంతో ఎస్ఐ బీ శ్రీనివాసులును సస్పెండ్ చేసినట్లు చెప్పారు. సమావేశంలో సీఐలు చంద్రశేఖర్, రామ్‌లాల్ ఊట్కూర్ ఇన్‌చార్జి ఎస్సై భాగ్యలక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో 11 గేదెలు మృతి

గద్వాల, జూన్ 15 : జోగుళాంబ గద్వాల జిల్లా గద్వాల మండల పరిధిలోని లత్తీపురం గ్రామంలో శనివారం విద్యుదాఘాతంతో 11గేదెలు మృతి చెందాయి. బాధితులు, గ్రామస్థుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మోహన్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డిలు పాడిపరిశ్రమగా గేదెలు పెట్టుకొని జీవిస్తున్నారు. ఉదయం గేదెలను మేపడానికి గ్రామ సమీప పొలాలలోకి తీసుకెళ్లారు. అప్పటికే అక్కడ విద్యుత్ తీగలు కిందపడి విద్యుత్ సరఫరా ఉండటంతో గేదెలు దానిని తాకగానే విద్యుదాఘాతానికి గురయ్యాయి. దీంతో 11గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. గేదెల విలువ దాదాపు రూ.5లక్షల మేరకు నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు. ఈ సంఘటనపై బాధితులు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పశుసంవర్ధక శాఖ డాక్టర్ హరిప్రియ పోస్టుమార్టం నిర్వహించారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ANDHRA JYOTHI CLASSIFIEDS
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం

రియల్ ఎస్టేట్ (మార్కెటింగ్)
★ షాద్‌నగర్ మరియు జడ్చర్ల హైవే రోడ్డు ప్రక్కన DTCP లేఔట్‌తో అన్ని సౌకర్యాలు కలిగిన ప్లాట్లు మార్కెటింగ్ చేయడానికి 10th క్లాస్ to డిగ్రీ చదివిన మహిళలు కావలెను. మంచి గౌరవం & ఆకర్షణీయమైన ఆదాయం @ రవి ఇన్వెస్టర్స్ క్లబ్ 9989113377
AJH-002337

ప్లాట్స్ @ షాద్‌నగర్
★ షాద్‌నగర్ సిటీలో మరియు రాయికల్ టోల్ ప్లాజా వద్ద అద్భుతమైన సౌకర్యాలతో ప్లాట్స్ కలవు. @ రవి ఇన్వెస్టర్స్ క్లబ్ 9989113377
AJH-002338

PROPERTY FOR SALE
★ "Independent House for Sale" East Facing 180 yds 2BHK at Jadcherla M:9886154400
AJH-0246

కావలెను
★ మీ ఇంటి వద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి, న్యూ రికార్డులు వ్రాయుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000. సంప్ర။ 7842241787
AJV_192850

LAND FOR LEASE
★ శ్రీశైలం హైవే అనుకొని ముచ్చెర్ల క్రాస్‌లో 3000 గజాలు DTCP 95X288 FT, 3 పక్కల BT రోడ్డు E/F వ్యాపారాలకు అనుకూలం. సంప్ర: 9441922102
AJH-991

ANDHRA JYOTHI CLASSIFIEDS
ప్రతి 4లైన్లకు 200/- రూ॥
3+1 Scheme
ప్రతి అదనపు లైను 45/- రూ॥
9985411175
9550413644
ఆంధ్రజ్యోతి

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి



జడ్చర్లలోని భూసార పరీక్ష కేంద్రం



జడ్చర్లలో మట్టి నమూనాను పరీక్షిస్తున్న ఏడీఏ, ఏవోలు

భూసారం.. రైతుకు వికాసం

- మట్టి పరీక్షతో రైతులకు ప్రయోజనాలు
- మూడేళ్లుగా పట్టించుకోని అధికారులు

జడ్చర్ల, జూన్ 15 : భూసార పరీక్షలతో రైతుకు ఎన్నో ప్రయోజనాలున్నాయి. నేలలో ఏ రకమైన పోషకాలు ఉన్నాయి.. ఆ నేలల్లో ఏ పంటలు వేసుకోవాలి. ఎంత మోతాదులో ఎరువులు వాడాలి అనే విషయాలు తెలుసుకునేందుకు భూసార పరీక్షలు దోహదపడుతాయి. ఈ విషయంపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడంతో రైతులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. వ్యవసాయాధికారులు రైతులకు భూసార పరీక్షపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


భూసార పరీక్షలు నిర్వహించే విధానం

ఒక రైతుకు సంబంధించిన పొలంలో సరాసరిగా సేకరించిన మట్టిని భూసార పరీక్ష కేంద్రంలో పరీక్షలు నిర్వహిస్తారు. ఒక రైతుకు పది ఎకరాల వ్యవసాయభూమి ఉంటే పొలం నలుమూల వీ ఆకారంలో గుంత తీసి మొత్తం 20 స్థలాల్లో మట్టి సేకరించాలి. సేకరించిన మట్టిని ఒక కుప్పగా పోయాలి. అనంతరం నాలుగు కుప్పలు విడదీయాలి. వీటిలో ఎదురెదురుగా ఉన్న కుప్పలను తీసుకుని, మిగిలిన కుప్పలను తొలగించాలి. అలా అరకేజీ మట్టి వరకు చేయాలి. అరకిలో మట్టిని ఒక కవరులో పోసి, భూసార పరీక్ష కేంద్రానికి తీసుకురావాలి. కాగా పరీక్షల కోసం సేకరించే మట్టిని చెట్టు నీడ, గట్టున్న స్థలం, పెంటకుప్పలు, నీరు నిలువ ఉన్న స్థలం, ఎరువులు పోసిన స్థలంలో తీసుకోకూడదు. 10ఎకరాలలో సేకరించిన మట్టిని సరాసరిగా తీసుకుని, భూసార పరీక్షలు నిర్వహించిన అనంతరం ఫలితాన్ని అధికారులు వెల్లడిస్తారు. ఆ ఫలితాల ఆధారంగా ఏ పంటలను వేసుకోవాలి, వేసిన పంటలకు వేయాల్సిన ఎరువుల గురించి తెలుసుకోవచ్చు. ఏడాదిలో రెండు పంటలు సాగుచేసుకునే రైతులు ప్రతీ సంవత్సరం భూసార పరీక్ష చేయించుకోవాలి. సంవత్సరానికి ఒక్క పంటను మాత్రమే సాగు చేస్తే మూడేళ్లకు ఒక పర్యాయం భూసార పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

మూడేళ్లుగా...

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాలతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వ్యవసాయ పొలాలలో సేకరించిన మట్టినమూనాతో భూసార పరీక్షలు నిర్వహించాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జడ్చర్లలోని భూసార పరీక్ష కేంద్రంలో 2016-17లో 81,158 మట్టినమూనాలు, 2017-18లో 36,422, 2018-19లో 59,184, 2019-20లో 11,827, 2020-21లో 20,102 మట్టినమూనాలకు పరీక్షలు చేశారు. 2021-22 నుంచి 2023-24 సంవత్సరం వరకు భూసార పరీక్షలు నిర్వహించలేదు. కొందరు రైతులు రూ.10 చెల్లించి భూసార పరీక్షలు చేయించుకుంటున్నారు. గడిచిన మూడేళ్లలో కేవలం ఒక వెయ్యిలోపు మట్టినమూనాలకు మాత్రమే భూసార పరీక్షలు నిర్వహించినట్లు భూసార పరీక్ష కేంద్రం అధికారులు వెల్లడించారు. ప్రతీ సీజన్‌లో మట్టినమూనా పరీక్షలు చేయించుకుని, వచ్చిన ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగిస్తే దిగుబడి బాగుంటుందని అధికారులు వెల్లడిస్తున్నారు. రానున్న రబీ సీజన్‌లోనైనా భూసార పరీక్షలు నిర్వహించేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

నేల స్వభావాన్ని తెలుసుకోవాలి



రైతులు తమ వ్యవసాయ పొలానికి సంబంధించిన మట్టినమూనాలు తీసుకువచ్చి నేల స్వభావాన్ని తెలుసుకోవాలి. దీంతో ఆ నెలలో ఏ రకమైన పంటలు సాగుచేసుకోవాలి, ఎంత మోతాదులో ఎరువులు వేసుకోవాలనే విషయం అర్థం అవుతుంది. దీంతో రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గడంతో పాటు దిగుబడి కూడా అధికంగా వస్తుంది.

- అంజనేయులు, ఏడీఏ, భూసార పరీక్ష కేంద్రం

అనుమానాస్పదంగా చిరుత మృతి



మృతి చెందిన చిరుత పులి

దోమలపెంట, జూన్ 15 : నల్లమల అటవీ ప్రాంతం శ్రీశైలం ఘాట్ రోడ్డు సమీపంతో చిరుత పులి మృతి చెందినట్లు స్థానికులు గమనించి అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. దోమలపెంట ఎఫ్ఆర్‌వో గురుప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట రేంజ్ పరిధిలోని శ్రీశైలం డ్యాం సమీపంలో సుమారు ఎనిమిది నెలల వయస్సు కల్గిన చిరుత మృతదేహాన్ని పరిశీలించి రాత్రి వేళ ఏదైనా గుర్తు తెలియని వాహనం ఢీకొన్నదా లేక ఇంకెవరైనా హాని తలపెట్టారా అన్న కోణంలో విచారణ నిర్వహించామని ఎఫ్ఆర్‌వో చెప్పారు. చిరుత మృతికి గల కారణాలను తెలుసుకునేందుకు అమ్రాబాద్ పశువైద్యుడు డాక్టర్ అనిల్‌తో ఐఎఫ్ఎస్ సుశాంత్ అధ్వర్యంలో చిరుత మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. ఓ క్రూర మృగంతో పోట్లాడటంతో చిరుత మృతి చెందినట్లు పశు వైద్యుడు నిర్ధారించారన్నారు. అనంతరం ఖననం చేశామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో హైటికాస్ సంస్థ ఎన్‌జీవో సభ్యుడు బాపిరెడ్డి, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...
ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.
మహబూబ్‌నగర్ : 9985411175, 9985403259
నాగర్‌కర్నూల్ : 9985410905
కల్వకుర్తి : 9985403252
వనపర్తి : 9985403242
గద్వాల : 9985403238
నారాయణపేట : 9985411463
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9985411365


జోరుగా పొట్టేళ్ల విక్రయాలు



మహబూబ్‌నగర్‌లోని న్యూటౌన్‌లో పొట్టేళ్లు కొనుగోలు చేస్తున్న ముస్లింలు

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 15 : బక్రీద్ పండుగలో ఖుర్బానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. మూడు రోజుల పాటు పొట్టేళ్ల మాంసాన్ని పంపిణీ చేస్తారు. సోమవారం బక్రీద్ పండుగ నేపథ్యంలో పొట్టేళ్ల విక్రయాలు జోరందుకున్నాయి. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని న్యూటౌన్‌తో పాటు వివిధ ప్రాంతాల్లో విక్రయ కేంద్రాలు వెలిశాయి. పొట్టేళ్ల కేంద్రాలు ముస్లింలతో కిటకిటలాడాయి. పొట్టేళ్ల బరువును బట్టి రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు ధరలు ఉన్నాయి.

నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00
సంధ్య 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
సుదర్శన్ 35 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
శాంతి 70 - నారాయణగూడ 9.00pm
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 8.00am | లక్ష్మి క.మం - అల్వాల్ 11.00,2.30
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00am | విజేత 70 - బోరబండ 8.00am
BR హైటెక్ - మాదాపూర్ 8.00am | భుజంగ 70 - జీడిమెట్ల 8.00am
సాయిరాం - మల్కాజ్‌గిరి 8.00am | శ్రీప్రేమ 70 - తుక్కుగూడ 11.00,9.00
శ్రీరాములు - మూసాపేట 8.00am | సుష్మ 70ఎంఎం - వనస్థలిపురం
భ్రమరాంబ - కూకట్‌పల్లి 8.00am | 11.00,2.00,6.00,9.00
ఏషియన్ సినీస్క్వేర్ - ఆర్.సి.పురం 1.30pm | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.35pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,4.30 | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 7.00,10.05
ఏషియన్ రాధిక - కాప్రా 1.40pm | లక్ష్మీకళ - మూసాపేట్ 8.00,11.20,6.25
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.40pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.20pm

HIT HIT SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.40am | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.40pm | INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 4.35pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.45am | INOX నెక్లెస్ సత్వ - కావాడిగూడ 10.40pm
PVR ఎస్2 నోవ - మల్లాపూర్ 4.20pm | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00pm
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.30am | మీరజ్ సినిమాస్ - బాలానగర్ 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.45pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.00pm
మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 11.15,2.30
PVR ఎస్2 70 - వరంగల్ | నేషనల్ 70ఎంఎం - కల్వకుర్తి | తిరుమల 70ఎంఎం - గజ్వేల్
శ్రీసాయిరాం 70ఎంఎం - ఖమ్మం | భువనేశ్వరి 70ఎంఎం - ఐజా | ముకుంద్ - మహబూబాబాద్
తిరుమల 70ఎంఎం - కరీంనగర్ | శ్రీనివాస 70 - మహబూబ్‌నగర్ | మహేశ్వరి 70 - బాన్సువాడ
శ్రీరామ 70ఎంఎం ఎ/సి - వనపర్తి | హరిహర 70 - జమ్మికుంట | కనకదుర్గ 70 - గంగావతి
SHRAY MOTION PICTURES THRO PARAMJYOTHI FILMS

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



GANESH BHARI 9296509333

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.15,9.45
శ్రీలక్ష్మి కళామందిర్ 70 - అల్వాల్ 11.30,2.30,6.00,9.00 | శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎంఎం - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00 | వెంకటేశ్వర 70ఎంఎం - గుమ్మడిదల 11.30,2.30,6.00,9.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.40am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.45pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 5.30pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.30pm
మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00am
SANTOSH ENTERTAINMENTS 9553374555 / 8121666662



RAMAKRISHNA GLITTERATI, ABIDS, 11:30 a.m., 6:00, 9:15 p.m.
MUKTA A2 SENSATION (Fully Renovated) KHAIRATABAD, 11:45 a.m., 3:00, 9:30 p.m.
AMB CINEMAS GACHHIBOWLI, 10:20 a.m., 1:20, 4:25, 7:25, 10:30 p.m.
PRASADS MULTIPLEX NTR GARDENS, 12:00 Noon, 2:15, 8:00, 10:45 p.m.
PVR INOX: CYBERABAD INORBIT MALL - MADHAPUR, 10:30, 1:40, 4:50, 8:00, 11:10 p.m. | SUJANA FORUM PRISTAGE MALL - KPHB, 10:00, 1:10, 4:20, 7:30, 10:40 p.m. | ICON HI-TECH - MADHAPUR, 10:20, 1:30, 4:40, 7:50, 11:00 p.m. | NEXT GALLERIA MALL - PANJAGUTTA, 10:10, 1:20, 4:30, 7:40, 10:50 p.m. | IRRAM MANZIL, 10:00, 1:10, 4:20, 7:30, 10:40 pm.. | MUSARAMBAGH, 10:00, 1:10, 4:20, 7:30, 10:40 p.m. | CENTRAL MALL - PANJAGUTTA, 10:20, 1:30, 4:40, 7:50, 11:00 p.m. | RK MALL - BANJARA HILLS, 11:50, 1:30, 7:30, 10:40 p.m. | ATRIUM MALL - GACHIBOWLI, 10:10, 1:20, 4:30, 7:40, 10:50 p.m. | PRESTON PRIME - GACHIBOWLI, 10:00, 1:10, 7:50, 11:00 p.m. | GVK ONE - BANJARA HILLS, 10:10, 1:20, 4:30, 7:40, 10:50 p.m. | MP MALL - KACHIGUDA, 10:10, 1:20, 4:30, 7:40, 10:50 p.m. | GSM MALL - MIYAPUR, 10:00, 1:10, 4:20, 7:30, 10:40 p.m. | SATTVA NECKLACE MALL - KAVADIGUDA, 10:10, 1:20, 4:30, 7:40, 10:50 p.m. | ASHOKA - KUKATPALLI, 10:20, 1:30, 7:30, 10:30 p.m. | S2 CINEMAS MALLAPUR, 10:00, 1:10, 7:40, 10:50 p.m. | S2 CINEMAS WARANGAL, 10:25, 1:35, 7:30, 10:40 p.m. | ARMOOR |
Cinépolis: LULU MALL - KUKATPALLY, 10:30, 1:30, 3:30, 4:30, 7:30, 10:30 p.m. | MANTRA MALL - ATTAPUR, 10:30, 1:30, 3:30, 4:30, 7:30, 10:30 p.m. | CCPL - MALKAJGIRI, 10:30, 1:30, 3:30, 4:30, 7:30, 10:30 p.m. | SUDHA - SHALIBANDA, 11:00, 2:00, 5:00, 8:00, 11:00 p.m. | DSL VIRTUE MALL - UPPAL, 10:30, 1:30, 3:30, 4:30, 7:30, 10:30 p.m.
ASIAN: CINE PLANET - KOMPALLY, 10:45, 1:35, 4:20, 7:20, 10:40 p.m. | VAISHNAVI, 10:50, 1:35, 4:25, 7:25, 10:40 p.m. | M CUBE MALL - ATTAPUR, 10:50, 1:35, 4:25, 7:25, 10:40 p.m. | MUKTA CINEMAS A2 MJR CINEMAS NARAPALLI, 4:30, 10:30 p.m. |
MIRAJ: BALANAGAR, 10:30, 1:30, 7:50, 10:50 p.m. | CHNADRA NAGAR, 11:20, 2:20, 7:50, 10:50 p.m. | MIYAPUR, 11:00, 2:00, 7:40, 10:40 p.m. | MALKAJGIRI, 11:00, 2:00, 7:40, 10:40 p.m.
PLATINUM GACHHIBOWLI, 9:00, 11:45, 2:30, 5:15, 8:00 10:45 p.m. | AMEERPET, 10:30, 4:30, 10:30 p.m. |
INDRA VENKATARAMANA COMPLEX KACHIGUDA, 11:30, 6:00 p.m.
MOVIEMAX AMR MALL MOULALI, 10:45, 1:45, 4:45, 7:45, 10:45 p.m.
TIVOLI SECUNDERABAD, 11:00, 1:50, 4:40, 7:40, 10:40 p.m.
AAA CINEMAS AMEERPET, 10:50, 1:40, 4:30, 7:25, 10:20 p.m.
J PRASAD MADINAGUDA, 10:45, 1:35, 4:20, 7:20, 10:40 p.m.
TARAKARAMA KACHIGUDA, 11:15, 2:15, 6:00, 9:00 p.m.
METRO THEATRE BAHADURPURA, 11:30, 2:30, 6:00, 9:00 p.m.
SAI RAJA MUSHEERABAD, 11:30, 2:30, 6:00, 9:00 p.m.

SUPER HIT నేడే చూడండి
యూత్ జనరేషన్ కు సరికొత్త కంటెంట్ ఇది పక్కా మీ సినిమా



PVR గలేరియా - పంజాగుట్ట 11.00am
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.35pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 11.00am
AAVISHKAR MOVIES CREATIONS 7330891221

SUPER HIT నేడే చూడండి



PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.20am | INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 1.45pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.40pm | INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.15pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.15am | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 9.45pm
PVR ఎస్2 70ఎంఎం ఎ/సి - వరంగల్

SUPER DUPER BLOCK BUSTER HIT నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.30,6.30 | వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,6.15 | రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 11.30,6.00
ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.20,5.55,10.30 | ఐకాన్ - హైటెక్‌సిటీ 10.05,5.10,10.30 | ఎం.పి మాల్ - కాచిగూడ 4.40,10.20 | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,4.15,10.15 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.30,1.50,8.00 | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 9.15,3.00,8.15
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,1.20,7.15,10.20 | పివిఆర్ - ఎర్రమంజిల్ 10.15,7.40,10.45 | నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.30,7.35,10.40 | ఏషియన్ సినీస్క్వేర్ - ఆర్.సి.పురం 1.35,7.30,10.30 | సినిమాస్ - బాలానగర్ 11.10,5.20,7.30,10.30 | టివోలి - సికింద్రాబాద్ 11.00,1.50,7.40,10.40
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15,7.45,10.50 | పివిఆర్ - ముసారాంబాగ్ 11.20,4.00,10.50 | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.20,7.25,10.30 | సినీ ప్లానెట్ - కొంపల్లి 4.40,10.15 | సినిమాస్ - చందానగర్ 11.10,7.30,10.30 | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.30,7.30,10.40
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి | మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.20,7.50 | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | సినీటౌన్ - మియాపూర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.15
MYTHRI MOVIE DISTRIBUTORS LLP



సంధ్య 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అర్జున్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30 | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 2.30,9.30 | వెంకటరమణపద్మావతి - కాచిగూడ 2.30,9.15 | రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 2.30,9.15
ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.45,1.30,8.05,10.50 | ఐకాన్ - హైటెక్‌సిటీ 10.35,4.15,7.30,10.45 | జిఎస్ఎమ్ - మదీనగూడ 10.10,1.25,7.35,10.50 | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.50,1.45,10.45 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | టివోలి - సికింద్రాబాద్ 4.40,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,1.35,4.30,7.40,10.45 | పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00,4.35,7.50,11.05 | ఎం.పి మాల్ - కాచిగూడ 10.40,12.50,7.25,10.30 | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.20,4.30,7.35,10.40 | సినిమాస్ - బాలానగర్ 2.10,10.35 | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.50,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00,1.20,7.25,10.40 | పివిఆర్ - ముసారాంబాగ్ 10.45,1.45,7.50,11.05 | నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.35,1.10,7.45,10.40 | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.40,7.30,10.30 | సినిమాస్ - చందానగర్ 11.10,4.40,7.50,11.00 | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.05,1.20,7.25,10.40 | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | షా షహాన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ప్రారంభం సరే.. పరిశుభ్రత మాటేది

- పాఠశాలల్లో స్కావెంజర్ల తొలగింపు
- పనిభారంతో పంచాయతీ, మునిసిపల్ కార్మిక సిబ్బంది



బురదమయంగా మారిన అయిజ కస్తూర్బా విద్యాలయం

అయిజ, జూన్ 15 : పారిశుధ్య కార్మికులు లేకుండానే పాఠశాలలు ప్రారంభమయ్యాయి. నెలన్నర రోజులుగా వేసవి సెలవులతో మూతపడిన పాఠశాలలను జూన్ 12న ప్రారంభించారు. పాఠశాలలు మూసి ఉంచటంతో లోపలా, బయట దుమ్ముధూళితో పాటు చెత్తాచెదారం, ముళ్లకంపలు, పిచ్చిమొక్కలు పెరిగాయి. పాఠశాలల ఆవరణల్లో పారిశుధ్యం నెలకొంది. తరగతి గదులు, కార్యాలయాలు బూజుపట్టాయి. అష్టకష్టాలు పడి ఉపాధ్యాయులు పాఠశాలలను తెరిచేశారు. అయితే ఈ పనులు చేసేందు కోసం గతంలో ప్రభుత్వం స్కావెంజర్లను నియమించింది. కరోనా కాలంలో అత్యవసర పరిస్థితిలో పైపనులు చేసేందుకు వీరి స్థానంలో ప్రభుత్వం తాత్కాలికంగా పట్టణ ప్రాంతంలో మునిసిపాలిటీకీ, గ్రామాల్లో పంచాయతీలకు అప్పగించింది. అరకొర జీతంతో, పనిభారం కారణంగా వారు పనిచేయడం లేదు. ఇలాంటి పరిస్థితిలో అటెండర్లు, స్వీపర్లు లేకుండా పారిశుధ్య పనులు చేపట్టేది ఎవరనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో పాటు అందరిలోను ఉత్కంఠ నెలకొంది.

పారిశుధ్య కార్మికులుగా స్కావెంజర్లు

ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్లు, స్వీపర్లు లేకపోవటంతో ప్రభుత్వం పాఠశాలల పారిశుధ్య కార్మికులుగా స్కావెంజర్లను 2017 సంవత్సరంలో నియమించింది. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఒక్కొక్కరు చొప్పున వీరిని ఏర్పాటు చేసింది. ఉన్నత పాఠశాలకు ఇద్దరు చొప్పున నియమించింది. అయిజ మండలంలో 29 ప్రాథమిక, 15 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. ఇందులో ఒక్కొక్కరు చొప్పున 44 మంది స్కావెంజర్లు ఉండేవారు. 12 ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఇద్దరు చొప్పున 24 మంది స్కావెంజర్లు విధులు నిర్వహించారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో 297 ప్రాథమిక పాఠశాలలు ఉండగా అందులో 297 మంది స్కావెంజర్లు పనిచేసేవారు. 82 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉండగా 82 మంది స్కావెంజర్లు పనిచేశారు. 93 ఉన్నత పాఠశాలలు ఉండగా ఒక్కొక్క పాఠశాలలో ఇద్దరు చొప్పున మొత్తం 186 మంది స్కావెంజర్లు పనిచేసేవారు. జిల్లాలో 472 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా మొత్తంగా 565 మంది స్కావెంజర్లు పనిచేస్తున్నారు. వీరికి ప్రభుత్వం రూ.2500 వేతనం చెల్లించేది.

స్కావెంజర్ల విధులు

ప్రభుత్వ పాఠశాలల్లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో స్కావెంజర్లను ప్రభుత్వం నియమించింది. వీరు పాఠశాలల ఆవరణను పరిశుభ్రంగా ఉంచటం, తరగతి గదులను శుభ్రపరచటం, మరుగుదొడ్లు, మూత్రశాలలు శుభ్రపరచటం, మొక్కలకు, విద్యార్థులకు అందుబాటులో నీరు ఉంచటం, మొక్కల సంరక్షణ, బెల్ కొట్టడంతో పాటు వారివారి అనుకూలతను బట్టి పాఠశాలల్లో పనులు చేసేవారు. మొత్తానికి వీరు పారిశుధ్య కార్మికులుగా పనిచేసేవారు. ప్రస్తుతం వీరిని కరోనా నేపథ్యంలో గతంలో తొలగించింది.

సిబ్బంది కొరత

పాఠశాలల్లో పరిశుభ్రత పనులు ప్రస్తుతం మునిసిపాలిటీ, గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం అప్పగించింది. ఇక్కడ ఉన్న సిబ్బంది కొరత, పనిభారం కారణంగా ప్రతీరోజు చేయాలంటే వారికి సాధ్యం కాకపోవటంతో వారు పాఠశాలల వైపు తిరిగి చూడటం లేదు. అరకొర సిబ్బందితో పాఠశాలలపై దృష్టి పెడితే గ్రామాల్లో పరిశుభ్రత పడకేసే ప్రమాదం లేకపోలేదు. ప్రస్తుతం పాఠశాలలు ప్రారంభమయ్యాయి. పనిచేసేవారు లేక ఉపాధ్యాయులు, విద్యార్థులే పరిశుభ్రత పనులు చేసుకోవాల్సి వస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లను ఏర్పాటు చేయాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.



సంకాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తోటలకు నీటిని మళ్లిస్తున్న స్కావెంజర్(ఫైల్)

పారిశుధ్య పనులు చేయిస్తున్నాం



కష్టసాధ్యంగా ఉన్నప్పటికి మునిసిపాలిటీ పరిధిలో వారిచేత, గ్రామ పంచాయతీ పరిధిలో పంచాయతీ సిబ్బంది చేత పారిశుధ్య పనులు చేయిస్తున్నాము. స్కావెంజర్ల విషయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాలేదు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాఠశాలలకు, విద్యార్థులకు ఇబ్బంది రాకుండా పనిచేయిస్తాం.

- ఇందిర జిల్లా విద్యాధికారి

పోలీసు అధికారులకు ఐజీ సత్కారం



అధికారులను సత్కరిస్తున్న ఐజీ సుధీర్‌బాబు

మహబూబ్‌నగర్, జూన్ 15 : ఎస్సీ, ఎస్టీ, అత్యాచారం కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులు, పోలీసులను మల్టీజోన్ ఐజీ సుధీర్‌బాబు సత్కరించారు. 4.2.2016న బోయపల్లికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు అదే గ్రామానికి చెందిన దళిత అమ్మాయిపై లైంగికదాడి చేసిన కేసులో నిందితుడు గోదా మల్లేష్‌కు యావజ్జీవ కఠిన కారాగార శిక్షతో పాటు మరో పదేళ్ల శిక్ష పడేందుకు కృషిచేసిన కేసులో శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఐజీ పలువురు అధికారులను సత్కరించారు. నిందితుడిపై అప్పటి రూరల్ ఎస్సై రాజేశ్వర్‌గౌడ్, డీఎస్పీ కృష్ణమూర్తిలు పూర్తి ఆధారాలతో చార్జిషీట్ దాఖలు చేయడంతో నిందితుడికి శిక్ష ఖరారైంది. కేసు విచారణ జరిపిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాంబక్ష్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, పీసీలు అశోక్‌రెడ్డి, సురేశ్‌కుమార్‌లను ఆయన సత్కరించారు. కార్యక్రమంలో జోగులాంబ జోన్ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్, అడిషనల్ ఎస్పీ ఎ.రాములు, డీఎస్పీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంపై

రాజీలేని పోరాటం నిర్వహిస్తాం

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జాన్‌వెస్లీ



అమరచింతలో స్థలాల కోసం గుడిసెలు వేసుకొని ఉన్న లబ్ధిదారులతో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర నాయకుడు జాన్‌వెస్లీ

అమరచింత, జూన్ 15 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జాన్‌వెస్లీ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం అమరచింతలోని దుంపాయికుంటలో ప్లాట్ల కోసం పోరాడుతున్న లబ్ధిదారులకు సంఘీభావంగా పార్టీ సీనియర్ నాయకుడు మహిమూద్‌తో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కొన్ని సందర్భాల్లో మద్దతు ఇచ్చినా ప్రజా సమస్యలపై మాత్రం రాజీ పడమని అన్నారు. 1997లో ఆనాటి మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి పట్టాల పంపిణీ చేసి పొజిషన్ చూపించకపోవడంతో గత ఏడాది నుంచి ప్లాట్ల లబ్ధిదారులు ఇక్కడే గుడిసెలు వేసుకుని పోరాటం కొనసాగిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల కోడ్‌ల నేపథ్యంలో సమస్య పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వహించారని ఆయన అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని రకాల కోడ్‌లు ముగిసినందున నూతన ప్రభుత్వం ఇక్కడ గుడిసెలు వేసుకుని ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వెంకటేష్, మండల నాయకులు అజయ్, బుచ్చన్న, కురుమన్న, శ్రీనివాసులు, వసంత, మాణిక్యమ్మ, మంజుల, జమ్మన్న, సాంసోను తదితరులున్నారు.

సుంకేసుల డ్యాంకు పెరిగిన వరద

- ఇన్‌ఫ్లో 15 వేల క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 15,100 క్యూసెక్కులు

రాజోలి, జూన్ 15 : గద్వాల జిల్లా రాజోలి శివారులోని సుంకేసుల డ్యాంకు శనివారం వరద ప్రవాహం పెరిగింది. ఎగువన కురిసిన వర్షం కారణంగా డ్యాంకు శనివారం ఉదయం 15 వేల క్యూసెక్కుల నీరు రావడంతో డ్యాం నాలుగు గేట్లు తెరిచి 15,130 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు డ్యాం జేఈ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సాయంత్రానికి వరద ప్రవాహం కాస్త తగ్గుముఖం పట్టింది. సాయంత్రం డ్యాంకు 8,700 క్యూసెక్కుల నీరు రావడంతో రెండు గేట్ల ద్వారా 8,600 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. డ్యాం సామర్థ్యం 1.20 టీఎంసీ కాగా, ప్రస్తుతం 1.026 టీఎంసీ నీరు ఉందని, నీటి నిల్వ 292.00 మీటర్లు కాగా, ప్రస్తుతం 291.50 మీటర్లు నమోదు అయినట్లు జేఈ రాజు తెలిపారు. ప్రతీ ఏటా ఏరువాక పౌర్ణమి తరువాత డ్యాంకు నీరు వచ్చేవని, ఈ సారి ముందుగానే ఎగువ నుంచి నీరు వచ్చిందని కొందరు రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం



విద్యుత్ స్తంభాని ఢీకొట్టిన కారు

బిజినేపల్లి, జూన్ 15 : నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌కు కూతవేటు దూరంలో అదుపు తప్పి కారు విద్యుత్ స్తంభాన్ని శనివారం ఉదయం బలంగా ఢీకొట్టింది. కారులో ఉన్న వారు స్వల్ప గాయాలతో బయట పడడంతో తృటిలో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గోపాల్‌పేట నుంచి నారాయణపేట జిల్లాకు కారులో కుటుంబ సభ్యులతో కలిసి వెళ్తుండగా బిజినేపల్లిలో ప్రధాన రహదారి పక్కన ఉన్న 33కేవీ విద్యుత్ లైన్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో స్తంభం రెండుగా చీలింది. కారులో ఉన్న మేఘనకు, ఆమె ఇద్దరి పిల్లలకు స్వల్పంగా గాయాలయ్యాయి. విద్యుత్ స్తంభం కారుపై పడి ఉంటే పెద్ద ప్రమాదం జరిగేదని, స్తంభం పడకపోవడంతో తృటిలో పెను ప్రమాదం తప్పిందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

సారా స్థావరాలపై దాడులు

- 15లీటర్ల సారా స్వాధీనం, 600లీటర్ల బెల్లం పానకం ధ్వంసం



చంద్రబండ తండాలో బెల్లం ఊటను ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

పెద్దకొత్తపల్లి, జూన్ 15 : మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం ఎక్సైజ్, డీటీఎఫ్ అధికారులు దాడులు నిర్వహించినట్లు కొల్లాపూర్ ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి తెలిపారు. పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని మారేడుమానుదిన్నెతండా, చంద్రబండతండాల్లో దాడులు నిర్వహించి 15లీటర్ల సారా స్వాధీనం చేసుకుని 600లీటర్ల బెల్లంపానకం ధ్వంసం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మారేడుమానుదిన్నెతండాలో ఇద్దరిపై కేసు నమోదు చేసి తహసీల్దార్ యూసుఫ్‌అలీ ఎదుట బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా క్రమంగా సారా బట్టీలు పెట్టి సారా తయారు చేసిన, రవాణా చేసినా, అమ్మినా బైండోవర్ చేసి లక్ష రూపాయలు జరిమానా లేదా ఒక సంవత్సరం జైలు శిక్ష విధించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో డీటీఎఫ్ సీఐ కల్యాణ్, తెలకపల్లి సీఐ రమణయ్య, ఎస్ఐ అరుణ, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన తండాల్లో..

అమరచింత, జూన్15 : మండల పరిధిలోని పలు తండాల్లో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి, నాలుగు లీటర్ల సారాను స్వాధీనపరుచుకున్నారు. ఈ సందర్భంగా వనపర్తి డీటీఎఫ్ ఎక్సైజ్ అధికారుల బృందం ప్రత్యేక వాహనాల్లో తూకియానాయక్ తండా, కొత్త తండా, చంద్రప్ప తండా, బాలకృష్ణపూర్ తండాలో ముమ్మరంగా దాడులు నిర్వహించారు. దాడుల్లో రెండు కేసులను నమోదు చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. ఎక్సైజ్ కమిషనర్ డైరెక్టర్ ఆదేశానుసారం ఈ దాడులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. సీఐలు వెంకటరెడ్డి, కరుణ, ఎస్సైలు కృష్ణకాంత్, విశ్వనాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ఊర్కొండ, జూన్ 15: డబ్బులు వృథాగా ఖర్చు చేస్తున్నావని తల్లి మందలించడంతో ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊర్కొండపేట శివారులో ఉన్న కాటన్ మిల్లులో శుక్రవారం రాత్రి ఈ సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన సతీష్‌కుమార్ సింగ్ (36) కాటన్ మిల్లులో ఉపాధి పొందుతూ భార్య పిల్లలతో అక్కడే నివాసం ఉంటున్నాడు. భార్య కొన్ని రోజుల క్రితం పుట్టింటికి వెళ్లిందని అన్నారు. ఒంటరిగా ఉంటూ మద్యం సేవిస్తూ డబ్బులు వృథాగా ఖర్చు చేస్తున్నావని తల్లి మందలించడంతో మనస్తాపం చెంది ఇంట్లోకి వెళ్లి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి సోదరుడు శైలేష్‌కుమార్‌సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం



పిట్టల పర్వతాలు (ఫైల్)

మన్ననూర్, జూన్ 15: అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోని శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. మన్ననూరు గ్రామానికి చెందిన పిట్టల పర్వతాలు(62) శనివారం ఉదయం పశువులను వ్యవసాయ పొలం వద్దకు తోలుకొని శ్రీశైలం-హైదరాబాద్ రహదారిపై వెళుతున్న క్రమంలో ఓ గుర్తు తెలియని ద్విచక్ర వాహనం అతి వేగంతో ఢీకొట్టింది. రహదారిపైనే కింద పడిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. పర్వతాలును చికిత్స నిమిత్తం అచ్చంపేట సివిల్ ఆసుపత్రికి తీసుకెళ్లగా, పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన ద్విచక్ర వాహనం కోసం గ్రామస్థులు సీసీ కెమెరాల్లో అన్వేషించినా ఆచూకీ లభించలేదు.

రెండు బైకులు ఢీ

- ఇద్దరికి తీవ్ర గాయాలు

వనపర్తి రూరల్, జూన్ 15 : రెండు బైకులు ఒకదానికొకటి ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన వనపర్తి జిల్లా పరిధిలోని అంజనగిరి గ్రామ శివారులో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పాన్‌గల్ మండలం బుసిరెడ్డిపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు క్రాంతికుమార్ విధులు ముగించుకుని వనపర్తి పట్టణానికి బైక్‌పై వస్తుండగా అంజనగిరి గ్రామ శివారులో ఎదురుగా పాన్‌గల్ వైపు వెళ్తున్న గోపాల్‌పేటకు చెందిన రామాంజి బైకులు ఢీకొన్నాయి. ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వారిని అంబులెన్స్‌లో జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. రూరల్ ఏఎస్సై బాలయ్యను వివరణ కోరగా ఇప్పటివరకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

పశువుల పట్టివేత

అలంపూర్ చౌరస్తా, జూన్ 15: ఉండవల్లి మండల పరిధిలోని సరిహద్దులో ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రం వద్ద శనివారం అధికారులు పశువులను పట్టుకున్నారు. ఉండవల్లి ఎస్ఐ శ్రీనివాస్ వివరాల ప్రకారం.. కర్నూలు నగరానికి చెందిన పోగుసాయి అనే వ్యక్తి మురళీకృష్ణకు చెందిన వాహనంలో ఒక ఎద్దును పెబ్బేరు సంతలో విక్రయించేందుకు తీసుకెళ్తుండగా టోల్‌ప్లాజా వద్ద పోలీసులు పట్టుకున్నారు. అలాగే కర్నూలు నగరానికి చెందిన కుర్వఆంజనేయులు బొలెరో వాహనంలో మూడు ఆవులను, లేగదూడను పెబ్బేరు సంతకు తరలిస్తుండగా పోలీసులు అదుపులో తీసుకున్నారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో విక్రయించేందుకు తీసుకెళ్తున్నట్లు గుర్తించి ఇద్దరిపై కేసు నమోదు చేసి సదరు పశువులు గోశాలకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

పేకాట శిబిరంపై పోలీసులు దాడి

- 16 మందిపై కేసు నమోదు
- రూ.1,59,680 నగదు, రెండు కార్లు, ఆరు బైక్‌లు, 14 మొబైల్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

బిజినేపల్లి, జూన్ 15 : బిజినేపల్లి మండలంలోని వట్టెం శివారులో పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారంతో శనివారం సాయంత్రం పోలీసులు పేకాట శిబిరంపై దాడి చేసి 16 మంది పేకాట రాయులపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. పేకాట రాయుల నుంచి రూ.1,59,680 నగదు, రెండు కార్లు, 6 బైక్‌లు, 14 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొన్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి మిగతా వారిని అదుపులోకి తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.

విద్యార్థుల బలిదానాలే కళాశాలల ఏర్పాటుకు నాంది

- మంత్రి జూపల్లి కృష్ణారావు



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, వేదికపై ఎంపీ, ఎమ్మెల్సీ

కందనూలు, జూన్ 15 : ఎంతోమంది విద్యార్థుల బలిదానాల మీదే ఈ రోజు రాష్ట్రంలో కళాశాలలు ఏర్పాటుకు దోహదపడ్డాయని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. వైద్య కళాశాల ఫ్రెషర్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి వారితో పాటు ప్రభుత్వ వైద్య కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ గౌస్‌మోయినోద్దీన్, కలెక్టర్ ఉదయ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సమావేశం కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వృత్తిలో నైపుణ్యం సాధించి చదివించిన తల్లిదండ్రులకు, విద్యాబోధన చేసిన అధ్యాపకులకు, కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఎంపీ మాట్లాడుతూ విద్యార్థులకు తాను చదువుకున్న పూర్వ అనుభవాలను తెలియజేశారు. విద్యార్థులు బాగా చదువుకుని వైద్య వృత్తికి మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా కూచకుళ్ల దామోదర్‌రెడ్డి విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ ప్రాంతానికి చదువుతోపాటు సమాజ సేవ కోసం వైద్య విద్యార్థులు కృషి చేయాలన్నారు. జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలు



రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలను ప్రారంభిస్తున్న పురోహితులు

కందనూలు, జూన్ 15 : సుమారు 500ఏళ్ల చరిత్ర కలిగిన అత్యంత పురాతనమైన ఆలయం నాగర్‌కర్నూల్ మండలంలోని శ్రీపురం గ్రామంలో రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి శనివారం అభిషేకం, తిరుమంజనం, విశ్వక్సేనారాధన, పుణ్యావచనం, రక్షబంధనం, అంకురార్పణ తదితర పూజా కార్యక్రమాలు వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త రంగాచార్యులు, ప్రధాన అర్చకులు వినోదాచార్యులు, మురళీధరాచార్యులు, అచ్యుతాచార్యులు బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు.

నేడు గరుడముద్ద ప్రసాద పంపిణీ

శ్రీరంగనాయకస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతిపాత్రుడైన గరుత్మంతుడి పటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి బ్రహ్మోత్సవాలకు సంకేతంగా అటు సకల దేవతలకు, ఇటు మానవజాతికి తెలిపేలా గరుడపట ధ్వజారోహణం ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అష్టదిక్పాలకులకు, పంచలోక పాలకులు, దేవతలకు ఆహ్వానించే భేరీ పూజ వైభవంగా నిర్వహిస్తారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. అంతేకాకుండా గరుడపట ధ్వజారోహణం సందర్భంగా గరుత్మంతునికి నైవేద్యంగా పెట్టిన అనంతరం గరుడ ముద్ద అనే ప్రసాదాన్ని సంతానం కోరుకునే దంపతులకు అర్చకులు పంపిణీ చేయనున్నారు గరుడముద్ద ప్రసాదాన్ని స్వీకరించిన సంతానం లేని మహిళలకు, రుగ్మతలతో బాధపడే వారికి మేలు జరుగుతుందనేది భక్తుల నమ్మకం. స్వామి వారి బ్రహ్మోత్సవాల సమయంలో మాత్రమే గరుడముద్దలు పంపిణీ చేసే కార్యక్రమం ఉంటుందన్నారు. ఉదయం 10 గంటలకు గరుడ ముద్ద కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆలయ ధర్మకర్త రంగాచార్యులు కోరారు.

పూడూరులో

నంది విగ్రహం ధ్వంసం



ధ్వంసమైన నంది విగ్రహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు, గ్రామస్థులు

గద్వాల, జూన్ 15 : గద్వాల మండల పరిధిలోని పూడూరు గ్రామంలో శనివారం మల్లికార్జున స్వామి దేవాలయంలో నంది విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. చోళుల కాలం నాటి అతి పురాతనమైన ఆలయం. గుర్తు తెలియని వ్యక్తులు నందివిగ్రహం తలను తొలగించారు. గుప్త నిధుల కోసమే నంది విగ్రహాన్ని ధ్వంసం చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సంఘటనపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో పేకాట జోరుగా సాగుతుందని, గ్రామానికి కొంత దూరంలోని ఆలయాలు, పొదలలో ఆటలు ఆడుతుంటారని గ్రామస్థులు తెలిపారు. దానికితోడు పూడూరు గ్రామం గతంలో రాజుల రాజధానిగా విరాజిల్లడంతో గుప్తనిధులు దొరుకుతాయని చాలా మంది గుర్తు తెలియని వ్యక్తులు గ్రామంలో అక్కడక్కడ త్రవ్విన సంఘటనలు ఉన్నాయి. పోలీసులు ఈ గ్రామంపై ప్రత్యేక నిఘా ఉంచాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ సంఘటనపై గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ విషయంపై ఎస్సై పర్వతాలను వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని వివరించారు.

సహకార అర్బన్ బ్యాంక్ డైరెక్టర్‌ల కమిటీ

- ఎన్నికల షెడ్యూల్ విడుదల

మహబూబ్‌నగర్ (కలెక్టరేట్), జూన్ 15 : రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ పాలమూరు సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ మేనేజింగ్ కమిటీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినట్లు సహకార శాఖ డిప్యూటీ రిజిస్ట్రార్, ఎన్నికల అధికారి టైటస్‌పాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలమూరు సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ మేనేజింగ్ కమిటీ ఎన్నికలకు జూన్ 18, 19, 20 తేదీలలో బ్యాంక్ ఆవరణలో నామినేషన్లు ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. జూన్ 21న నామినేషన్ల పరిశీలన, జూన్ 22న నామినేషన్ల ఉపసంహరణ, జూన్ 27న పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలింగ్ ఉదయం ఎనిమిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మేనేజింగ్ కమిటీ (డైరెక్టర్స్)లో 12 మంది సభ్యులుంటారని, ఎస్సీ/ఎస్టీలకు 1, మహిళలకు 2, జనరల్ కేటగిరికి 9 కేటాయించినట్లు తెలిపారు. 9 జనరల్ స్థానాలలో శేర్ హోల్డర్‌లకు 3, డిపాజిటర్లకు 2, బ్యాకింగ్ రంగంలో అనుభవం ఉన్న వారికి 1, లీగల్, ఫైనాన్స్, వాణిజ్య పరిశ్రమ రంగంలో ఉన్న వారికి మూడు కేటాయించినట్లు ఆయన ప్రకటనలో తెలిపారు.

మంత్రి జూపల్లికి వినతి



జూపల్లికి వినతిపత్రం అందజేస్తున్న ఎక్సైజ్ వాహనాల డ్రైవర్లు

కొల్లాపూర్, జూన్ 15 : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఎక్సైజ్ కార్యాలయాల్లో పెట్టిన తమ వాహనాలకు రెండు సంవత్సరాలుగా డబ్బులు రావడం లేదని పేర్కొంటూ ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో శనివారం మంత్రి జూపల్లి కృష్ణారావుకు లిఖితపూర్వకంగా వినతి పత్రం అందజేశారు. తమ వాహనాల బిల్లులు రెండు సంవత్సరాల నుంచి రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని, ఎక్సైజ్ శాఖ మంత్రిగా స్పందించి తమకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను ఇప్పించాలని వాహనాల డ్రైవర్లు మంత్రిని కోరారు. స్పందించిన మంత్రి పెండింగ్‌లో ఉన్న బిల్లుల వివరాలను ఎక్సైజ్ కమిషనర్‌ను ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే బడ్జెట్ మంజూరు చేయించి పెండింగ్ బిల్లులు విడుదల చేయించేలా చర్యలు చేపడుతానని డ్రైవర్లకు హామీ ఇచ్చారు. ఎక్సైజ్ వాహనాల డ్రైవర్లు ఎండి.షకీల్, అన్వర్‌పాషా, విజయ్‌కుమార్, భగవాన్ రెడ్డి, ఉస్మాన్, పరమేష్, ఆనంద్, సైదులు, శివ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాన్ని కూల్చివేసిన అధికారులు



మామిళ్లపల్లిలో అక్రమ కట్టడాన్ని కూలుస్తున్న అధికారులు

ఉప్పునుంతల, జూన్ 15 : మండల పరిధిలోని మామిళ్లపల్లి గ్రామంలో రాజాల్‌రావు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ప్రహరీని నిర్మించారంటూ గ్రామస్థులు డీపీవో కృష్ణకు ఫిర్యాదు చేశారు. డీపీవో ఆదేశాల మేరకు శనివారం డీఎల్‌పీ వెంకటయ్య, డీఎస్పీ పల్లె శ్రీనివాసులు, ఎంపీవో నారాయణ, ప్రంచాయతీ కార్యదర్శి ప్రదీప్‌రెడ్డి, ఏఎస్సై సుజ్ఞానం ఆధ్వర్యంలో అక్రమ ప్రహరీ గోడను ఎక్స్‌కవేటర్ సహాయంతో కూల్చివేశారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన



శస్త్ర చికిత్స చేసుకున్న వారితో ప్రముఖులు

వంగూరు జూన్ 15; మండలంలోని పోల్కంపల్లిలో శంకర నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై, చీమర్ల, భీరం వారు సంయుక్తంగా గ్రామంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఇందులో కంటి వైద్య పరీక్షలు నిర్వహించి కంటి దోషం ఉన్న వారికి ఉచితంగా ఆపరేషన్లు చేశారు. ఇప్పటి వరకు మొత్తం 1025 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వీరిలో 235 మందిని కంటి దోషం ఉన్న వారిని గుర్తించగా 95 మందకి కంటి ఆపరేషన్లు చేశారు. శనివారం శిబిరాన్ని సీఎం రేవంత్‌రెడ్డి బావ మంద అల్వాల్‌రెడ్డి సందర్శించారు. శాస్త్రచికిత్స చేసుకున్న వారితో మాట్లాడారు. గ్రామంలో ఆధునిక సౌకర్యాలతో కంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. చీమర్ల రాధకృష్ణారెడ్డి, బొజ్జ రాంకుమార్‌రెడ్డి, డిండి లింగారెడ్డిలు పాల్గొన్నారు.

అభయుడి ఆలయ భూముల కౌలు రద్దు చేయాలి



తహసీల్దార్ చెన్నకిష్టన్నకు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

ఊర్కొండ, జూన్ 15: మండలంలోని ఊర్కొండపేట అభయాంజనేయస్వామి ఆలయం భూముల కౌలును రద్దు చేయాలని మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శనివారం తహసీల్దార్ చెన్నకిష్టన్నకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆలయానికి సంబంధించిన భూమిని కౌలు రైతులు సాగుచేసుకునేందుకు శుక్రవారం వేలం పాట నిర్వహించారని తెలిపారు. వేలం పాట ఉన్న విషయం అధికారులకు, రైతులకు తెలియజేయాల్సిన ఆలయ అధికారులు ఎవరికీ తెలియకుండా గుట్టు చప్పుడు కాకుండా నిర్వహించి తమకు అనుకూలమైన వారికి కౌలుకు ఇచ్చారని ఆరోపించి, వేలం పాట రద్దు చేసే వరకు పోరాడుతామని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఆలయ అధికారులు పంచాయతీ కార్యదర్శికి వేలం పాట ఉన్న విషయం తెలియజేయాల్సి ఉన్నా మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ధ్రువీకరిస్తూ ఊర్కొండ పంచాయతీ కార్యదర్శి మోతీలాల్ లిఖితపూర్వకంగా పేర్కొన్నారు. దాంతో ఆలయ అధికారుల నిర్లక్ష్యం, తమ అస్మదీయులకు ఇవ్వాలని నాయకుల ఒత్తిడి మేరకు ఇచ్చినట్లు మండల కేంద్రానికి చెందిన నాయకులు విమర్శిస్తున్నారు. అధికారులు తక్షణం కౌలు వేలం పాట రద్దు చేయాలని భక్తులు కోరుతున్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు కంఠం విజయుడు, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, బంగారయ్య, చందు, అంజి, శంకర్ తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటదాస్

పెద్దకొత్తపల్లి, జూన్ 15 : వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటదాస్ అన్నారు. శనివారం పెద్దకొత్తపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ గురించి ఆయన సలహాలు, సూచనలు ఇచ్చారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, పాటించని వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. డాక్టర్ విజయ్‌కుమార్, సీహెచ్‌వో శ్రీనివాసులు, ల్యాబ్‌టెక్నీషియన్ లక్ష్మీనరసింహగౌడ్, ఫార్మాసిస్టు సంపత్‌కుమార్, ఎంఎల్‌హెచ్‌పీ జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

'గైర్హాజరైన అధికారులపై ఫిర్యాదు చేస్తాం'

కొల్లాపూర్, జూన్ 15 : మండల సర్వసభ్య సమావేశానికి ప్రభుత్వ శాఖల అధికారులు గైర్హాజరు కావడం దురదృష్టకరమని, వారిపై జిల్లా ఉన్నతాధికారులకు, కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ఎంపీపీ మూలే రజిత పేర్కొన్నారు. శనివారం కొల్లాపూర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ అధ్యక్షత వహించారు. ఎంపీడీవో పట్టాభి రామారావు, తహసీల్దార్ శ్రీకాంత్‌లు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు గైర్హాజరుపై ఎంపీటీసీ సభ్యుడు శంకర్ నాయక్ ప్రశ్నించగా.. అధికారులు రాకపోతే తమ సమస్యలు ఎవరికి చెప్పాలని సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని గ్రామాల్లో రేషన్‌కార్డు లేని వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, గతంలో చేసుకున్న వాటితోపాటు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ శ్రీకాంత్ వివరించారు. వైద్యాధికారి చంద్రశేఖర్ మాట్లాడారు. ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. వివిధ గ్రామాల మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'అసద్‌పూర్ భూములకు పట్టాలివ్వాలి'

కొల్లాపూర్, జూన్ 15 : కొల్లాపూర్ మండల పరిధిలోని మొలచింతలపల్లి శివారులో ఉన్న అసద్‌పూర్ భూములు సాగు చేస్తున్న రైతులకే ప్రభుత్వం పట్టాలివ్వాలని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కొల్లాపూర్ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశం అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 40 సంవత్సరాల నుంచి సురభి సంస్థానాధీశుల అసద్‌పూర్ భూములు పేదలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారని, ఆ రైతులకే ప్రభుత్వ హక్కు పత్రాలివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి బి.శివవర్మ, పెద్దకొత్తపల్లి మండల కార్యదర్శి దశరథం, మండల నాయకులు ఎండి.సలీం, సురేందర్, బత్తినిరాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

పేదలందరికీ ఇంటి స్థలాలు పంచాలి

● పెంట్లవెల్లి: పేదలందరికీ ఇంటి స్థలాలు, సాగు భూములు పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. శనివారం మండల కేంద్రంలో సీపీఎం నాయకులతో ఆదేవిదంగా పెంట్లవెల్లి గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నెంబరు 22, 24లో 14ఎకరాల 36గుంటల భూమిని, అదేవిదంగా 449 సర్వే నెంబరులో 62ఎకరాల సాగు భూమిని నిరుపేదలకు పంచాలని వారు పేర్కొన్నారు. 20సంవత్సరాల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోసమని కొనుగోలు చేసి నేటికీ పంచకపోవడం దారుణమని వారన్నారు. సీపీఎం మండల నాయకులు హనుమంతు, ఎల్లగౌడ్, శ్రీనివాసులు, తిమ్మస్వామి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

శనీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

బిజినేపల్లి, జూన్ 15 : నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలోని నంది వడ్డెమాన్‌లోని సార్థా సప్త జేష్టదేవి సమేత శనీశ్వర స్వామికి శనివారం భక్తులు నల్లని వస్త్రాలు ధరించి నల్లని నువ్వులు, తిల తైలాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతికుమార్ మాట్లాడుతూ శనీశ్వర స్వామికి తిల తైల అభిషే కాలు, బ్రహ్మ సూత్రం ఉన్న పరమ శివుడికి రుద్రాభిషేకాలు చేయాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తెల్లవారు జాము నుంచి శనీశ్వర స్వామిని, బ్రహ్మ సూత్రం ఉన్న పరమశివుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్‌రావు, కమిటీ సభ్యులు వీరశేఖర్, ప్రభాకరాచారి, ఆలయ సహాయ అర్చకులు గవ్వమఠం ఉమ్మయ్య, జయంత్, సిబ్బంది గోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి

పెద్దకొత్తపల్లి, జూన్ 15 : ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి అన్నారు. శనివారం పెద్దకొత్తపల్లిలోని కస్తూర్బా విద్యాలయంలో 81 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్ నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కస్తూర్బా విద్యాలయం విద్యార్థులు మంత్రి, ఎంపీకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాధకబాధకాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదివి కన్న తల్లిదండ్రులకు, పుట్టి పెరిగిన ఊరుకు పేరు ప్రతిష్టలు తీసుకొస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు సూచించారు. కస్తూర్బా విద్యాలయంలో వర్షానికి పైకప్పు నీరు పారుతుండడంతో భవనం ఫ్లోరింగ్ చేయించాలని, భవనానికి కలర్ వేయించాలని, లైబ్రరీని ఏర్పాటు చేయాలని, ప్రొజెక్టర్ ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ లత విద్యార్థినులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డాక్టర్ మల్లురవిల దృష్టికి తీసుకెళ్లగా పాఠశాలకు కావాల్సిన వాటిపై ప్రతిపాదనలు తయారు చేసి పంపాలని అక్కడే ఉన్న సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యనందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. సీఈవో గోపాల్‌నాయక్, జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, మండల విద్యాధికారి చంద్రుడు, డీఆర్‌డీవో పీడీ చిన్న ఓబులేష్, ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్, జడ్పీటీసీ మేకల గౌరమ్మ, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నాగపూర్ విష్ణు, మాజీ సర్పంచ్‌లు ఆదెర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, వి.సత్యం, పి.చిన్నయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రావు, వైస్ ఎంపీపీ దీపిక మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య, ఎంపీటీసీ రవికుమార్, ప్రతాప్‌రెడ్డి, రామచంద్రయ్య, శశికళ, ఆంజనేయులు, వెంకటయ్య, గోపాల్‌రావు, లక్ష్మణ్‌రావు, మెరుగు రాజు, చంద్రయ్య పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లిలో కస్తూర్బా విద్యాలయంలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

నిర్లక్ష్యం చేస్తే సహించబోను..

కొల్లాపూర్, జూన్ 15 : కొల్లాపూర్ మునిసిపాలిటీ అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యం చేస్తే తాను సహించబోనని అధికారులు, ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. శనివారం కొల్లాపూర్‌లోని నూతన గ్రంథాలయ భవనంలో నిర్వహించిన మునిసిపాలిటీ పరిధిలోని వివిధ శాఖల ప్రత్యేక సమీక్షా సమావేశానికి మంత్రితో పాటు, ఎంపీ మల్లురవి హాజరయ్యారు. మునిసిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్య అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మునిసిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని, పారిశుధ్య సమస్య తలెత్తకుండా చూసేందుకు జేసీబీ, ట్రాక్టర్ వాహనాలతో పాటు తాగునీటి సరఫరాలో తలెత్తుతున్న ఇబ్బందులను అధిగమించేందుకు నూతన మోటార్ల కోసం నిధులు మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ ఎమ్మెల్యే నిధుల నుంచి 25లక్షల రూపాయలు కొల్లాపూర్ మునిసిపాలిటీకి కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. అంతకు ముందు గతంలో మంజూరు చేసిన నిధుల వివరాలను, కొనసాగిన అభివృద్ధి పనుల వివరాలను మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసన్‌ను అడిగి తెలుసుకుని రికార్డులు పరిశీలించారు. ఎంపీ మల్లురవి మాట్లాడుతూ తాను ఎంపీగా గెలవడంలో కొల్లాపూర్ నియోజకవర్గ పాత్ర కీలకంగా ఉందని, తన ఎంపీ కోటా నిధులను అభివృద్ధి పనులకు మంజూరు చేస్తానని పేర్కొన్నారు. అనంతరం మల్లురవిని చైర్‌పర్సన్, కౌన్సిలర్లు శాలువా, పూల మాలలతో సన్మానించారు. మునిసిపల్ వైస్ చైర్‌పర్సన్ మహెముదాబేగం, మునిసిపల్ కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

చివరి ఆయకట్టుకు సాగునీరందిస్తాం

- కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, జూన్ 15: కేఎల్ఐ, డీ-82ను పూర్తి చేసి చివరి ఆయకట్టుకు సాగునీరందిస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. కాల్వ నిర్మాణంలో ఉన్న అడ్డంకులను తొలగించాలని, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేఎల్ఐలోని అసంపూర్తి పనులు, డీ-82, డీ-63, 64 కాలువల నిర్మాణాల్లో మిగిలిన పనులపై సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 2018 తర్వాత కేఎల్ఐ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని, దీంతో గత ప్రభుత్వంలో రైతులకు సాగునీరు అందించలేకపోయారని విమర్శించారు. డీ-82 కాలువను పూర్తి చేయించి వర్షాకాలంలోపు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వెల్దండ మండలం బర్కత్‌పల్లి వద్ద ఓ రైతు పొలంలో ఉన్న టేకు చెట్లకు నష్టపరిహారం ఇవ్వడం జరిగిందని, వాటిని తొలగించే పనులు అధికారులు చేపడుతున్నారని పేర్కొన్నారు. నష్టపోయిన రైతులకు రూ.19 కోట్లు పరిహారం ఈ మధ్యకాలంలో ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా కందకూరు పరిధిలో నష్టపోయిన రైతులకు రూ.7.40 కోట్లు, ఇబ్రహీంపట్నం పరిధిలోని రైతులకు రూ.8.63 కోట్లు పరిహారం చెల్లించాల్సి ఉందన్నారు. ఇప్పటికే కేఎల్ఐ ద్వారా 34 వేల ఎకరాలకు సాగునీరందిస్తున్నామని, డీ-82 పూర్తి చేసి మరో 37 వేల ఎకరాలకు సాగునీరందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కల్వకుర్తి మండలం తుర్కలపల్లి, వెల్దండ మండలం బర్కత్‌పూర్‌లలో అసంపూర్తి కాల్వల పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా, డీఎల్ఐ(డిండి లిఫ్ట్ ఇరిగేషన్) కింద చారకొండ మండలంలో గోకారం చెరువు ఉందని, ప్రజల అభిప్రాయం మేరకు దానిపై ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.



ఇరిగేషన్ అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటుకు స్థల సేకరణపై సమీక్ష

కల్వకుర్తి పరిధిలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటుకు సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని, అందుకు అవసరమైన వంద ఎకరాల స్థలాన్ని రెవెన్యూ అధికారులు గుర్తించాలని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. ప్రపంచ స్థాయిలో నైపుణ్య శిక్షణ యూనివర్సిటీ రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు అనువైన స్థలాన్ని గుర్తించి నివేదించాలని ఆదేశించారు. అనంతరం శుక్రవారం ముగిసిన క్రికెట్ పోటీల విజేతలను ఆయన అభినందించారు. జడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీసింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, మాజీ జడ్పీటీసీ అశోక్‌రెడ్డి, ఇరిగేషన్ అధికారులు సీఈ, ఎస్ఈ, ఈఈ, డిప్యూటీ ఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

కాలువ పనుల పరిశీలన

వెల్దండ: మండల పరిధిలోని చెర్కూర్ సమీపంలో అసంపూర్తిగా నిలిచిపోయి తిరిగి ప్రారంభమైన కాలువ పనులను జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, ఇరిగేషన్‌శాఖ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొన్నేళ్లుగా రైతు ఆక్షేపణ చేయడంతో నిలిచిపోయిన పనులు, అభ్యంతరాలు తొలగి తిరిగి ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. వారంపది రోజుల్లో కాలువ తవ్వకాల పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. అక్కడక్కడ మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తిచేస్తామని తెలిపారు. ఇరిగేషన్‌శాఖ ఎస్ఈ సత్యనారాయణరెడ్డి, ఈఈ శ్రీకాంత్, డీఈ దేవన్న, నాయకులు సంజీవ్‌కుమార్‌యాదవ్, ఆనంద్‌కుమార్, మోతీలాల్, వెంకటయ్యగౌడ్, వెంకటేష్, రాజశేఖర్, ఏఈ విశ్వనాథ్, శ్రీనుయాదవ్ తదితరులు ఉన్నారు.

కార్మికులకు ప్రభుత్వం అండ

- ఐఎన్‌టీయూసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మురహరి

అచ్చంపేటటౌన్, జూన్ 15: కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఐఎన్‌టీయూసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మురహరి అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి పాల్గొని మాట్లాడారు. జిల్లాలో కాంట్రాక్ట్ బేసిక్ వర్క్ చేస్తున్న వారికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్మికుల ఆరోగ్య స్థితిగతులపై వారిని కలిసి సమస్యలు తెలుసుకున్నామన్నారు. కార్మికుల కోసం ప్రభుత్వం అన్ని విధాల ఆదుకునేందుకు కృషి చేస్తుందన్నారు. అన్నివర్గాల ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల వరకు అయ్యే ఖర్చును ప్రభుత్వం భరిస్తుందన్నారు. రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు పర్వతాలు, మాజీ అధ్యక్షుడు సాయిబాబా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, మండలాల అధ్యక్షుడు మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవల్లో ఎమ్మెల్యే

ఉప్పునుంతల: మండల కేంద్రమైన ఉప్పునుంతలలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెగా సర్జికల్ క్యాంప్‌ను శనివారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. జిల్లా ఉప వైద్యాధికారి తారసింగ్, డీసీహెచ్ రమేష్ చంద్ర సూపరింటెండెంట్ ప్రభు, బిక్కునాయక్‌తో కలిసి ఎమ్మెల్యే ట్యూబెక్టమి ఆపరేషన్లు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం పట్ల నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ప్రజల విజ్ఞప్తుల మేరకే ఈ నెల 5 నుంచి సర్జికల్ మెగా క్యాంప్ చేపడుతున్నట్లు తెలిపారు. ఉప్పునుంతలలో 42 మందికి ట్యూబెక్టమి ఆపరేషన్లు చేసినట్లు ఆయన తెలిపారు.

తహసీల్దార్ శ్రీకాంత్, ఇన్‌చార్జి ఎంపీడీవో బాలచంద్ర సుజన్, ఎంపీపీ అరుణ, జడ్పీటీసీ సభ్యుడు అనంతప్రతాప్‌రెడ్డి, నాయకులు మోపతయ్య అనంతరెడ్డి, నర్సింహారెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.



సర్జికల్ మెగా క్యాంప్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

పెండింగ్ పాల బిల్లులు చెల్లించాలి

- ఎమ్మెల్యేకు పాడి రైతుల వినతి

కల్వకుర్తి, జూన్ 15 : విజయ డెయిరీలో పాలు పోసే రైతులకు పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులు చెల్లించేలా చూడాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డికి పాడి రైతులు శనివారం వినతి పత్రం అందజేశారు. కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాడి రైతులు ఎమ్మెల్యేకు పాడి రైతుల సమస్యలను వివరించారు. మూడు పాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, బిల్లులు వెంటనే ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని వినతిలో కోరారు. మినరల్ మిక్సర్, కాల్షియం, విజయ దాణా, పెండింగ్‌లో ఉన్న రూ.4 ప్రోత్సాహం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. పాడి రైతుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే పాడి రైతులకు హామీ ఇచ్చారు. వినతి పత్రం సమర్పించిన వారిలో పాలశీతలీకరణ కేంద్రం అధ్యక్షుడు శ్రీనివాసులు, నాయకులు శేఖర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రారంభమైన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

నాగర్‌కర్నూల్ టౌన్, జూన్ 15: జిల్లా కేంద్రంలోని భక్త లక్ష్మీ నరసింహ్మస్వామి 6వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభమయ్యారు. శనివారం ఆలయ ధర్మకర్త కాశీంశెట్టి విజయలక్ష్మి స్వామి ఆధ్వర్యంలో గణపతి హోమం, పుణ్యావచము, మంటప ఆరాధన, నవగ్రహ పూజ, స్వామివారి ఆవాహనము, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవిజయలక్ష్మి స్వామి మాట్లాడుతూ ఆదివారం సుదర్శన హోమం, శ్రీలక్ష్మీనరసింహస్వామి హవనము, మంగళహారతి, తీర్థ ప్రసాదాల వితరణ ఉంటాయని పేర్కొన్నారు. ఈ నెల 17న శ్రీలక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నామని తెలిపారు.

ఖేల్ ఇండియా కబడ్డీ కోచ్ పోస్టు కోసం దరఖాస్తులు

నాగర్‌కర్నూల్ టౌన్, జూన్ 15: తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో కల్వకుర్తిలో ఏర్పాటు చేయనున్న మినీ స్టేడియంలో ఖేల్ ఇండియా కబడ్డీ సెంటర్‌కు కోచ్ పోస్టుకు ఈనెల 20 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వి.సీతారాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లోని జిల్లా యువజన, క్రీడల అధికారికార్యాలయంలో దరఖాస్తుఅందజేయాలని పేర్కొన్నారు.

లక్ష్మణ్‌నాయక్ తండాలో ఉచిత సంచార వైద్య సేవలు

తిమ్మాజిపేట, జూన్ 15 : తిమ్మాజిపేట మండల పరిధిలోని లక్ష్మణ్‌నాయక్‌తండాలో శనివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నాగర్‌కర్నూల్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత సంచార వైద్య సేవలు తండావాసులకు అందించారు. ఈ సందర్భంగా తండాలోని 60ఏళ్లకు పైబడిన 46మంది వృద్ధులకు శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. రెడ్‌క్రాస్ జిల్లా సెక్రటరీ రమేష్‌రెడ్డి వృద్ధులకు పలు సూచనలు, సలహాలు చేశారు. రెడ్‌క్రాస్ జిల్లా యూత్ కన్వీనర్ కుమార్, తిమ్మాజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పర్యవేక్షకులు గౌస్, వైద్యులు డాక్టర్ యూసుఫ్, డాక్టర్ నవీద్, డాక్టర్ ఉమేరా, వైద్య సిబ్బంది జ్యోత్స్న పాల్గొన్నారు.

ఎస్‌జీటీలకు పండిట్ ప్రమోషన్లలో అవకాశం ఇవ్వండి



నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

కోడేరు, జూన్ 15 : రాష్ట్రంలో ఉన్న 20వేల మంది ఎస్‌జీటీలకు పండిత ప్రమోషన్లల్లో అవకాశం ఇవ్వాలని జిల్లా టీఎస్‌పీటీఏ జిల్లా అధ్యక్షుడు బోరెల్లి రాజు అన్నారు. శనివారం మండల పరిధిలోని మైలారం ప్రాథమిక పాఠశాల ఆవరణలో మధ్యాహ్నం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం బోరెల్లి రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్‌జీటీలు పండిత ప్రమోషన్లలో అవకాశం ఇవ్వకుండా కేవలం పండితులకే వంద శాతం ఇవ్వడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రతి ప్రాథమిక పాఠశాలకు తరగతి గదికొక ఉపాధ్యాయున్ని నియమించాలన్నారు. లేనిచో ప్రాథమిక ఉపాధ్యాయుల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపడుతామని అన్నారు. ఉపాధ్యాయులు ఈశ్వర్, నరసింహ, కుర్మయ్య, అగ్గురయ్య తదితరులు పాల్గొన్నారు.

నీట్ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

కల్వకుర్తిటౌన్, జూన్ 15: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న లాంగ్‌టర్మ్ నీట్ కొరకు అర్హులైన వారిని దరఖాస్తు చేసుకోవాలని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సిస్కూల్స్ ఆర్‌సీవో వనజ అన్నారు.

శనివారం ఒక ప్రకటనలో అర్హులైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. హైదరాబాద్‌లోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ సీవోఈ గౌలిదొడ్డి, నార్సింగి, చిలుకూరు, మహేంద్ర హిల్స్ గురుకులాల యందు ఉచిత శిక్షణఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. దరఖాస్తు రుసుం 200 ఉండి ఈనెల 24వ తేది వరకు ఉందని వివరించారు.

మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

నాగర్‌కర్నూల్ టౌన్, జూన్ 15: ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం ఏర్పడింది. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా తెప్ప శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడిగా ఎం.డీ.వాజీద్ అలీ, కె.రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా ఎ.రవికుమార్, సహాయ కార్యదర్శులుగా బి.చంద్రశేఖర్, బి.శేఖర్, కోశాధికారిగా వి.రాజు, కమిటీ సభ్యులుగా సి.బాలకుమార్, ఎం.శ్రీనివాసులు, ఎం.డీ. జహంగీర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా మెహమ్మద్ దర్వేష్ ఎన్నికయ్యారు.

ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ టెస్ట్‌కు ఎంపికైన విద్యార్థిని

చారకొండ, జూన్ 15: నేషనల్ మీన్స్ కం మేరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) టెస్టుకు మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఏలే అభినవీశ్వరి ఎంపికైనట్లు జీహెచ్ఎం భగవాన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జీహెచ్ఎం మాట్లాడుతూ ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థిని ఏలే అభినవీశ్వరికి ఇంటర్ వరకు ప్రతీ సంవత్సరం రూ.12 వేలు ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. స్కాలర్‌షిప్‌నకు ఎంపికైన విద్యార్థినికి జడ్పీ ఉన్నత పాఠశాలలో జీహెచ్ఎం భగవాన్‌రెడ్డితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థిని తల్లిదండ్రులు అభినందించారు. ఉపాధ్యాయులు యాదగిరి, కమలాకర్, అంజయ్య, నవీన్‌రెడ్డి, గౌరమ్మ, గీత, రజిత, రాజేందర్‌రెడ్డి, సుందర్, పీఈటీ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

తైబజార్ వేలం పాట రూ. 1,70,000

తిమ్మాజిపేట, జూన్ 15 : తిమ్మాజిపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన తైబజార్ సంత వేలం పాట 1,70,000 పాడారు. తిమ్మాజిపేట గ్రామానికి చెందిన రమాకాంత్ అనే యువకుడు ఈ వేలం పాటలో పాల్గొని తైబజార్‌ను దక్కించుకున్నారు. ఈ వేలంలో కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీదేవి, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యలో రాణించాలి

తెలకపల్లి, జూన్ 15 : ప్రభుత్వమందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు విద్యలో రాణించాలని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. శనివారం మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్‌రెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్, మహిళా సంఘం అధ్యక్షురాలు కొమ్ము సునీత, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, వీవో జగదీశ్వర్, కారోబార్ నారాయణ, గ్రామస్థులు కృష్ణారావు, హనుమంతురెడ్డి, వెంకటస్వామి, చంద్రయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కస్తూర్బా వాచ్‌మన్‌కు ఆర్థిక సహాయం



నైట్‌వాచ్‌మన్ రాములు భార్యకు ఆర్థిక సహాయం అందజేస్తున్న డీఈవో గోవిందరాజులు

పెద్దకొత్తపల్లి, జూన్ 15 : మండల కేంద్రమైన పెద్దకొత్తపల్లిలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో నైట్‌వాచ్‌మన్‌గా పని చేస్తున్న ఎదిరేపల్లి రాములు ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. ఆసుపత్రిలో చికిత్స కోసం ఒక రూ. లక్షా 50వేల ఖర్చు అయినట్లు కస్తూర్బా విద్యాలయం ప్రిన్సిపాల్ లత మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లగా 20వేల నగదును ఇచ్చారు. అట్టి నగదును జిల్లా విద్యాధికారి గోవిందరాజులు వాచ్‌మన్ భార్య ఎదిరేపల్లి భీమమ్మకు అందజేశారు. మండల విద్యాధికారి చంద్రుడు, ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, కస్తూర్బా ప్రిన్సిపాల్ లత తదితరులు ఉన్నారు.

అభయుడి ఆలయంలో భక్తుల సందడి

ఊర్కొండ, జూన్ 15: మండలంలోని ఊర్కొండపేట అభయాంజనేయస్వామి వారి ఆలయంలో శనివారం భక్తుల సందడి నెలకొంది. తెల్లవారుజామున అర్చకులు స్వామివారికి అభిషేకంతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు మొక్కులను చెల్లించుకొని సామూహిక వ్రతాలు నిర్వహించి అన్నదానం చేశారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు కిక్కిరిసి హనుమాన్ నామస్మరణంతో మారుమోగాయి. ఆలయ సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, వరలక్ష్మీ, శ్రీశైలం, అర్చకులు దత్తాత్రేయశర్మ, మహేష్‌శర్మ, ప్రవీణ్‌శర్మ, శ్రీనివాసశర్మ తదితరులు ఉన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి

వెల్దండ, జూన్ 15 : దేవాలయాల అభివృద్ధికి తనవంతుగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృషి చేస్తానని ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని పోతేపల్లి, పోచమ్మతండాలలో నిర్మించిన ఆంజనేయస్వామి దేవాలయాలను పరిశీలించి, ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాల్లో దేవాలయాలు ఒక అంతర్భాగమని, ఆలయాల అభివృద్ధికి ప్రతీ ఒక్కరు తోడ్పాటునందించాలని కోరారు. మాజీ సర్పంచ్ వెంకటమ్మ, నాయకులు కాడురాం, తానీషా, ఠాక్యానాయక్, రమేష్‌నాయక్, శ్రీనునాయక్, కిరణ్, రవి, రాము, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

చిరు ధాన్యాల సాగుతో అధిక దిగుబడులు

దోమలపెంట, జూన్ 15: చిరు ధాన్యాల సాగుతో అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ విస్తరణాధికారి భార్గవి అన్నారు. అమ్రాబాద్ మండలం సార్లపల్లి గ్రామంలో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో వటవర్లపల్లి, సార్లపల్లి, కుడిచింతలబైలు, గ్రామాలకు చెందిన ఆదివాసీ చెంచు గిరిజన రైతులకు ఆహార పంటలు(చిరుధాన్యాలు)సాగు పద్ధతిపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కోనేరు సంస్థ మండల సమన్వయకర్త శ్రీనివాసులు రైతు సంఘం నాయకులు తిరుపతయ్య, బయ్యన్న పాల్గొన్నారు.

జాతీయ రహదారి పనుల పరిశీలన

కల్వకుర్తి, జూన్ 15 : కల్వకుర్తి-సోమశిల జాతీయ రహదారి పనులను కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి శనివారం పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. రోడ్డు నిర్మాణ సమయంలో వాహనచోదకులకు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ జడ్పీటీసీ అశోక్‌రెడ్డి, నాయకులు రమాకాంత్‌రెడ్డి, వెంకటేశ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

'పుస్తకాల వ్యాపారం చేస్తే సహించేది లేదు'

కొల్లాపూర్, జూన్ 15 : జీవో నెంబరు ఒకటికి విరుద్ధంగా నడుచుకుంటున్న ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి బలుముల ప్రేమ్‌కుమార్ శనివారం ఒక ప్రకటలో డిమాండ్ చేశారు. కొల్లాపూర్ పట్టణంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో జీవో నెంబరు ఒకటికి విరుద్ధంగా పాఠశాలల్లో బుక్కులు, నోటు పుస్తకాలు, బెల్టులు, టైలు విక్రయిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు.

కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలి

కందనూలు, జూన్ 15 : మునిసిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం 26వేలు చెల్లించాలని మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర పిలుపు మేరకు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయంలో మునిసిపల్ కమిషనర్ నరేష్‌బాబుకు శనివారం వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, కార్మికులు పాల్గొన్నారు.

పుస్తకాల అందజేత

అమ్రాబాద్, జూన్ 15: పదర మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులను శనివారం పంపిణీ చేశారు. పదర జడ్పీటీసీ సభ్యుడు రాంబాబు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పదర మాజీ సర్పంచ్ రాయ శ్రీనివాసులు, ఎంపీడీవో మధుసూదన్ గౌడ్, హెచ్ఎం హనుమంతు నాయక్ ఉపాధ్యాయులు, విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.